

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

ఆదివారం 7-1-2024 పేజీలు 6

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


## శోభాయమానంగా
# శ్రీ కనకమహాలక్ష్మి రథయాత్ర..
### ప్రారంభించిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖపట్నం,జనవరి 6, మేజర్‌న్యూస్:**శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి కరుణాకటాక్షంతో దక్షిణ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే భాగ్యం కలిగిస్తారని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజల దీవెనలతో మళ్లీ 2024లో వైసిపి అధికారంలోకి ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం బురుజుపేట శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం తమ నియోజకవర్గ ప్రజలను చల్లగా కాపాడుతుందన్నారు. పవిత్రోత్సవంగా జరుగుతున్న మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా జగదాంబ జంక్షన్ వద్ద ఉన్న అంబికాబాగ్ నుండి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి రథయాత్ర అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యుల సమన్వయంతో మిగతా 2లో

# వీఎంఆర్డీఏ చీఫ్ ఇంజనీర్‌గా భవానీశంకర్
### ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల స్పెషలిస్టుగా గుర్తింపు



విశాఖపట్నం, జనవరి 06, మేజర్‌న్యూస్ :విశాఖ మెట్రోపాలిటిన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ చీఫ్ ఇంజినీర్‌గా వి. భవానీ శంకర్‌ను నియమించారు. ఆయన స్థానంలో ఇప్పటి వరకూ సేవలందించిన పి.శివప్రసాద్ రాజు డెప్యూటేషన్ రద్దు చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. భవానీ శంకర్ వుడా ఉన్నప్పటి నుంచీ అదే శాఖలో ఇంజనీర్‌గా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన వీఎంఆర్‌డీఏలో సూపరింటెండెంగ్ ఇంజనీర్‌గా ఉన్నారు. వీఎంఆర్‌డీఏ అయినప్పటి నుంచీ ఇంజనీరింగ్‌కు సంబంధించి అన్ని విభాగాలపై పూర్తి స్థాయి పట్టుంది. దీంతో భవానీ శంకర్‌కు చీఫ్ ఇంజనీర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ మిగతా 2లో

# జగన్ పాలనలో సామాజిక సాధికార విప్లవం





## అభివృద్ధి, సంక్షేమం కోసం సాహసోపేత నిర్ణయాలు తీసుకునేది జగన్ ఒక్కరే - డిప్యూటీ సీఎం బూడి
### పాలకులు.. సేవకులని సీఎంగా జగన్ నిరూపించారు



## బీసీ ఎస్సీ ఎస్టీల పట్ల చంద్రబాబుకి చిత్తశుద్ధి లేదు : మంత్రి మేరుగ నాగార్జున

విశాఖపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్ : రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా జగన్ పాలనలో సామాజిక సాధికార విప్లవం సాధ్యమైందని మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో అసమానతలు, అవినీతి, అశ్రిత పక్షపాతంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అవమానించి రాజ్యాంగ బద్ద మిగతా 2లో

## - ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ
## రూ. 3427కోట్లతో ఉత్తరంలో అభివృద్ధి చేశాము - సమన్వయకర్త కే కే రాజు

# మాది చేతల ప్రభుత్వం....
### ఎమ్మెల్యే జోగారావు



పార్వతీపురం రూరల్, జనవరి6 (మేజర్ న్యూస్):ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం ప్రతి హామీను అమలు చేస్తూ, ప్రజల ఆధార అభిమానాలుపొందుతున్నామని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. శనివారం వెంకంపేట గ్రామ శివారులో మండలానికి మంజూరైన కొత్త పెన్షన్లతోపాటు, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పెన్షన్ 3000 రూపాయలను అర్హులకు అందజేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు పెన్షన్ దారులు ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన మాట ప్రకారం తమ పెన్షన్ 3000 రూపాయలకు పెంచారని ఇది ఎంతో హర్షించదగ్గ విషయమని వృద్ధులు వితంతువులు ఆనందం వ్యక్తం చేస్తూ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధిని ముందుకు తీసుకెళుతున్నామని అన్నారు. ప్రతి ఒక్క అర్హుడ్ని అవినీతి అక్రమాలు రాజకీయ ఒత్తిళ్లు లేకుండా గుర్తించి వారికి ప్రభుత్వపరంగా రావాల్సిన ప్రతి సంక్షేమ ఫలం అందేలా జగన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బలగ రేవతి , ఎంపీపీ శోభారాణి గ్రామ సర్పంచ్ కృష్ణారావు , పి ఎస్ ఎస్ అధ్యక్షులు శివుని నాయుడు, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బొంగు రమేష్ ,బలగ నాగేశ్వరరావుతోపాటు మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

.....................1

# విద్యాభివృద్ధికి జగనన్న ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత
### విశాఖ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి



**విశాఖపట్నం జనవరి-6, మేజర్‌న్యూస్:** విద్యకు జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని విశాఖ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మూడవ జోన్ 26వ వార్డు పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ జీవీఎంసీ ప్రైమరీ స్కూల్లో సుమారు 2 కోట్ల 17 లక్షల వ్యయంతో పాఠశాల అభివృద్ధి పనులకు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు, ఎమ్.ఎల్.సి వరుదు కళ్యాణి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర మిగతా 2లో



## సన్నాహక సమావేశాలు
# నిర్వహించండి
### వైసిపి జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం/నరసన్నపేట,జనవరి6(మేజర్‌న్యూస్)ఈనెల 19న, విజయవాడలో జరగనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు చేపట్టవలసిన కార్యాచరణపై ఈనెల 8, 9 తేదీల్లో ఎమ్మెల్యే/ సమన్వయకర్త అధ్యక్షతన అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సమావేశాలకు నియోజకవర్గ పరిశీలకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు, పార్టీ నాయకులు, జేసీయస్ మండల ఇంఛార్జులు, సచివాలయం కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాలలో ప్రభుత్వం చేత నామినేటెడ్ అయిన నాయకులు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మేధావులు మరియు ప్రభావశీలులను నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆహ్వానించాలన్నారు. ఈ నెల 9, 12వ తేదీల్లో జరిగే కార్యక్రమాలకు మిగతా 2లో

# చింతపల్లిలో శాశ్వత ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేస్తాం

### కేంద్ర మత్స్యశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాల ప్రకటన- చింతపల్లిలో మత్స్యకారులతో మమేకమైన కేంద్ర మంత్రి -సాగర్ పరిక్రమలో భాగంగా మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించిన మంత్రి- పాల్గొన్న కేంద్ర సహాయమంత్రి డా.ఎల్.మురుగన్



విజయనగరంబ్యూరో జనవరి 06 :(మేజర్ న్యూస్)కేంద్రం మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాలు వారికి ఏవిధంగా చేరుతున్నాయనే అంశాన్ని పరిశీలించే లక్ష్యంతో చేపట్టిన సాగర పరిక్రమలో భాగంగా జిల్లాలోని తీరప్రాంత మత్స్యకార గ్రామమైన పూసపాటిరేగ మండలం చింతపల్లిలో కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాల, సహాయ మంత్రి డా.ఎల్.మురుగన్‌లు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు స్థానిక మత్స్య కారులతో మమేకమై వారి జీవన పరిస్థితులను ఆసక్తిగా తెలుసుకున్నారు. సముద్రతీరంలో చేపలు విక్రయిస్తున్న మహిళలతో మాట్లాడి వాటి విక్రయం ద్వారా ఎంత ఆదాయం వస్తుందనే విషయాన్ని ఆరా తీశారు. సముద్ర తీరంలో మత్స్యకారులతో కలసి ముచ్చటించారు.మత్స్యకార ప్రతినిధులు, లబ్దిదారులతో వారు నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతోపాటు కేంద్ర పథకాల వల్ల వారు ఏవిధంగా లబ్ధిపొందుతున్నదీ కేంద్ర మంత్రులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు బర్రి చిన్నప్పన్న, రాము తదితరులు తమ ప్రాంతానికి ఫ్లోటింగ్ జెట్టీ కాకుండా శాశ్వత స్థాయి జెట్టీ మంజూరు చేయాలని కోరారు. దీనిపై కేంద్ర మంత్రి రూపాల స్పందిస్తూ చింతపల్లి మత్స్యకారులకు శాశ్వత జెట్టీని మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇక్కడి నుంచి దేశ రాజధాని వెళ్లిన వెంటనే ఇందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేసేలా చర్యలు మిగతా 2లో

# పన్ను చెల్లింపు దారులే జాతి నిర్మాతలు
### - ఆదాయ పన్ను శాఖ అధికారి అర్చన చౌదరి




విశాఖపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్ :ప్రతీ పన్ను చెల్లింపుదారులు జాతి నిర్మాతలుగా గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని ఆదాయ పన్ను శాఖప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ (ఢిల్లీ) అర్చన చౌదరి అన్నారు. ఆదాయపు పన్నుల శాఖ శనివారం బీచ్ రోడ్డులోని జీవీఎంసీ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన టాక్స్ పేయర్స్ హబ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జనవరి ఆరు నుంచి 8 వ తేదీ వరకు టాక్స్ పేయర్స్ హబ్ (ఇకపై టి పీ హెచ్ అని పిలుస్తారు)ను దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేశారన్నారు. పన్ను చెల్లింపు దారుల ఫిర్యాదులు, సందేహాలు నివృత్తి చేయడానికి ఈ హబ్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ హబ్ ఉదయం 10 నుంచి రాత్రి 8 వరకు పని చేస్తుందని, పన్ను చెల్లింపు దారుల హబ్ మూడు రోజులపాటు ఏర్పాటు చేయబడు తుందనన్నారు. పన్ను చెల్లింపుదారులు పలు సేవలను ఇక్కడ పొందవచ్చున్నారు. ఇ ఇన్ఫర్మేషన్

# శ్రీ కనకమహాలక్ష్మి రథయాత్ర..

(మొదటి పేజీ తరువాయి)

లక్షలాదిమంది భక్తులు అమ్మవారు దర్శించుకుంటున్నారని తెలిపారు. పేదలు స్లమ్ ఏరియా ఎక్కువగా ఉన్న దక్షిణ నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు దక్షిణ నియోజకవర్గంలో జరుగుతున్నాయని తెలియజేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్





పాల్గొని శ్రీకృష్ణ పరమాత్మ పాటలకు ఆలయ నిర్వాహకులతో కలిసి నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనక మహాలక్ష్మి దేవస్థానం ఆలయ ఈవో శిరీష, చైర్మన్ కొల్లి సింహాచలం, కార్పొరేటర్లు మండల ప్రెసిడెంట్లు, క్లస్టర్ ఇంచార్జీలు, వార్డు అధ్యక్షులు స్టేట్ డైరెక్టర్లు, ఆలయ చైర్మన్ లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీఎంఆర్డీఏ చీఫ్ ఇంజనీర్‌గా భవానీశంకర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆ విభాగంలో ఆయన అభిమానులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ ఆథారిటీలో సూపరిం టెండెంట్ ఇంజినీరు అయిన పి. శివప్రసాద్ రాజు అక్కడ చీఫ్ ఇంజినీర్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ డెప్యూటేషన్ పై చీఫ్ ఇంజనీరుగా విఎంఆర్డిఎలో ఇప్పటి వరకూ పనిచేశారు. తాజాగా ఆయన డెప్యూటేషన్ రద్దు చేస్తూ ఎపిసిఆర్డిఎ కమిషనర్ వద్ద రిపోర్ట్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గతంలో భవానీ శంకర్ పీసీపీఐఆర్ కారిడార్ జాయింట్ డైరెక్టర్‌గా, వుడా ప్లానింగ్ లో చీఫ్ అర్బన్ ప్లానర్(సీయూపీ)గా సేవలందించారు. తాజాగా సీఈగా నియమించడంతో పలువురి నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటి వీఎంఆర్డీఏలో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులన్నీ ఈయన పర్యవేక్షణలోనే రూపుదిద్దుకున్నాయి.

# అరకులోయలో గొడ్డేటి మాధవికి ఘన స్వాగతం



**అరకులోయ, జనవరి 6, మేజర్‌న్యూస్:** అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా నియమితులై మొట్టమొదటిసారిగా అరకులోయకు విచ్చేసిన పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి.మాధవిశివప్రసాద్ కి శనివారం అపూర్వ స్వాగతం లభించింది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్న ఆమెకు ఆదివాసులు డప్పు వాయిద్యాలు, దింసా నృత్యాలతో, బాణాసంచ పేల్చి సాదరంగా స్వాగతించారు. ఓ బిడ్డకు తల్లి కాబోతున్న పార్లమెంట్ సభ్యురాలు అయిన గొడ్డేటి.మాధవి శివప్రసాద్ కు ఆదివాసీ మహిళలు పసుపు కుంకుమలతో తిలకం దిద్ది మంగళహారతి పట్టి ఆదరాభిమానాలతో స్వాగతం పలుకగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, గిరిజన యువకులు ద్విచక్ర వాహనాల ఊరేగింపుతో ఘనంగా స్వాగతం పలికారు. గంటకు పైగా సాగిన భారీ ఊరేగింపులో జై గొడ్డేటి.మాధవిశివప్రసాద్, జై జై జగన్ అంటూ యువత పెద్ద ఎత్తున నినాదాలు చేసింది. వైసిపి నాయకులు ఆదివాసీలు యువకులు కలిసికట్టుగా ప్రేమాభిమానంతో ఘనంగా స్వాగతం పలకడం పట్ల వైసీపీ సమన్వయకర్త, పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి.మాధవి శివప్రసాద్ ఆనందంతో ఉబ్బితబిబ్బయ్యారు. మునుపెన్నడూ లభించని ఆదరణ ప్రస్తుత పరిస్థితులలో ఆదివాసుల నుంచి లభించడంతో గర్భవతి అయిన ఆమె ముఖం కళ కళ లాడుతూ కనిపించింది. ఊహకందని విధంగా అన్ని వర్గాల ప్రజలు స్వాగతించడం పట్ల ఆమె ఆనందానికి అవధులు లకుండా పోయింది. నియోజకవర్గం పరిధిలోని హుకుంపేట, తడిగిరి, కొట్టనపల్లి, రంగశీల, కించుమండ, డుంబ్రిగుడ, అరుకు, ఎండపల్లివలస, అరకులోయలలో ఆమె విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాలను సందర్శించిన ఆమె గిరిజనుల కష్టసుఖాలు, మంచి చెడులను అడిగి తెలుసుకుని మీ వెంట నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. తడిగిరి గ్రామ సచివాలయంలో ఆమె పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి. మాధవిశివప్రసాద్ మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు అందరూ కలిసికట్టుగా పార్టీని బలోపేతం చేసి, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రచారం చేయడంతో పాటు వైయస్సార్సీపీని పటిష్ట పరచాలని కార్యకర్తలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా ప్రతినిధులు శెట్టి.రోషిణి, పెట్టెలి. సుస్మిత, రాజుబాబు, విశ్వేశ్వర్, పూర్ణిమ, రంజిత్, దురియా.ఆనంద్ కుమార్, వైసీపీ నాయకులు కొర్ర.గాసి, పెట్టేలి.శుక్ర, గొడ్డేటి.మహేష్, కొండబాబు, పాపారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార విప్లవం

(మొదటి పేజీ తరువాయి)

హక్కులను కాలరాసారని మండిపడ్డారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 41వ రోజు వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. బస్సు యాత్రలో భాగంగా గ్రేటర్ విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలోని 26 వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన జీవీఎంసీ స్కూల్‌ను వైఎసార్ సీపీ ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. అనంతరం మాధవధార నుంచి భారీ ఎత్తున బైక్ ర్యాలీని చేపట్టారు. వేలాది బైక్ లతో సామాజిక సాధికార బస్సుయాత్ర కైలాసపురం వద్ద ఇన్ ఆర్బిట్ మాల్ స్థలంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వద్దకు చేరుకుంది. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మంత్రి మేరుగ నాగార్జున, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ వై వీ సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర, గ్రేటర్ విశాఖ మేయర్ హరి వెంకట కుమారి, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే కే రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో 12.5 శాతం పేదరికం రాష్ట్రంలో ఉంటే, జగన్ హయాంలో 6 శాతానికి తగ్గిందని దీనికి వైసీపీ ప్రభుత్వ పాలన కాదా అని ప్రశ్నించారు. చంద్రగిరిలో పుట్టి కుప్పంలో పోటీ చేసే చంద్రబాబు, హైదరాబాద్ లో పుట్టిన లోకేశ్ మంగళగిరిలో పోటీ చేస్తున్న బ్రతుకు టీడీపీదైతే, జగన్ వచ్చే ఎన్నికల్లో వెనుకబడిన వర్గాల నేతల సీట్లు మార్చుతున్నారని విమర్శిస్తుండటం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలో అణగారిన వర్గాల నేతలు ఎక్కడ పోటీ చేసినా సరే గెలవగల సత్తాను సీఎం జగన్ ఇచ్చారని పేర్కొన్నారు. పాదయాత్ర పేరుతో సగం దూరం నడిచి పారిపోయిన లోకేశ్, ప్రజల కష్టాలు తీర్చుతానని చెప్పకుండా ఎర్ర బుక్ పేరుతో వైసీపీ నేతలకు బెదిరింపులు చేయడం సిగ్గు చేటని విమర్శించారుఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 25 లక్షలకు పెంచారు: ఉప ముఖ్య మంత్రి బూడి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ, డ్వాక్రా మహిళలకు రుణాలు, రైతుల రుణాలను మాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేస్తే, జగన్ ఇచ్చిన హామీ మేరకు దఫదఫాలుగా మాఫీ చేస్తున్నారన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో శాశ్వతంగా ఉంటేనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగి సామాజిక సాధికారత ఫరిడవిల్లుతుందన్నారు. విశాఖ నార్త్ లో వైసీపీ అభ్యర్థి కే కే రాజును వచ్చే ఎన్నికల్లో గెలిపించడంతో ద్వారా జగన్ ను సీఎంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు . ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాలకు చేయూతనివ్వాలని సంకల్పించారని, రెండు లక్షల నలభై ఆరు వేల కోట్ల ఖర్చు చేసిన ముఖ్యమంత్రి జగన్ తప్పితే మరెవరూ లేరని వ్యాఖ్యానించారు. 133 కులాలు ఉంటే వాటిని క్రోడీకరించి 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి సంక్షేమం అందిస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాలకు సమాజంలో గౌరవం కల్పించాలని జగన్ పరితపించారన్నారు. అధికారం పెద్దలదు కాదని, పేదలదని జగన్ నిరూపించారని, జగన్ పాలనలో పాలకులు ప్రజలకు సేవకులు మాత్రమేనని వివరించారు.

చంద్రబాబు హయాంలో మైనార్టీలే ఓటు బ్యాంక్ : మేయర్

గ్రేటర్ విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ, గతంలో ఎన్నో ప్రభుత్వాలు పాలన చేసినా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఓటు బ్యాంక్ లుగా మాత్రమే పరిగణించారని, సీఎం జగన్ సముచిత స్థానం కల్పించి కేబినెట్ లో చోటుతో పాటుగా ఉప ముఖ్యమంత్రి పదవులు, కార్పొరేషన్ చైర్మన్ ల పదవులు కట్టబెట్టి ఆత్మగౌరవం పెంచారని కొనియాడారు.

రూ. 3427కోట్లతో ఉత్తర నియోజకవర్గంలో అభివృద్ధి : కేకే

విశాఖ ఉత్తర నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కే కే రాజు మాట్లాడుతూ, సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతిక్షణం ప్రజాహితం కోసం పరితపిస్తుండటాన్ని చంద్రబాబు, ఆయన తోక పార్టీల అధ్యక్షులు ఓర్వలేక కోర్టుల కేసుల పేరుతో అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలకు సీఎం జగన్ చేసిన సామాజిక సాధికారతను చెప్పేందుకు బస్సు యాత్ర ద్వారా అన్ని వర్గాల నేతలు ప్రతిపక్షాలకు ధీటుగా వివరిస్తున్నారన్నారు. ఉత్తర నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూలేని విధంగా రూ. 3427కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనల్ను చేపట్టామని, 7 హాస్పిటల్స్, 14 స్కూల్స్ నిర్మాణం చేపట్టామని కే కే రాజు వివరించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జగ్గుపల్లి సుభద్ర మాట్లాడుతూ, దేశంలో గాంధీ, అంబేద్కర్ , పూలే కలలు గన్న సమాజాన్ని సాకారం చేసిన నేత జగన్ మోహన్ రెడ్డి ఒక్కరేనని గుర్తు చేసారు. వైసీపీ మైనార్టీ నాయకుడు ఎస్ ఏ రెహ్మాన్ మాట్లాడుతూ, చంద్రబాబు కేబినెట్ విస్తరణ చేసినపుడు లోకేశ్ ను మంత్రిని చేసుకున్నాడని, ఎస్టీలు, ముస్లింలు కనపించ లేదని మండిపడ్డారు.

# విద్యాభివృద్ధికి జగనన్న ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం విద్యకు మొదట ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి స్కూల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులలో భాగంగా సిటీస్ ప్రాజెక్ట్ కింద పాఠశాలల అభివృద్ధికి సుమారు 2 కోట్ల 17 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదులు, ఆట స్థలం పునరుద్ధరణ, అదనపు మరుగుదొడ్లు, ఆట వస్తువుల ఏర్పాటు, నూతన ఫర్నిచర్, బెంచీలు, పాఠశాల మరమత్తు పనులు, పెయింటింగ్ మొదలైన నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు.అనంతరం నగరం మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల ఉన్నతికి ఎంతో కృషి చేస్తున్నారని అమ్మబడి, విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు, బూట్లు తో పాటు ట్యాబులు ఇవ్వడమే కాకుండా స్కూల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు.తదుపరి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ, ప్రతి స్కూలును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని ప్రతి విద్యార్థి ఉన్నత చదువు చదివేందుకు ముఖ్యమంత్రి వారి విద్యాభివృద్ధికి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విశాఖ నగరంలో అనేక స్కూళ్లకు కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.సి.పి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్ మొక్క శ్రావణి, కార్పొరేటర్లు శశికళ, సాడి పద్మారెడ్డి, అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, డీఈవో చంద్రకళ, జివిఎంసి డిఈఓ శ్రీనివాస్, కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్, పిఈఓ లలిత తదితరులు పాల్గొన్నారు.

# సన్నాహక సమావేశాలు నిర్వహించండి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ/వార్డు సచివాలయాల స్థాయిలో కమ్యూనిటీ ఇంటరాక్షన్ పార్టీ నాయకులందరిని భాగస్వాములను చేయాలని అన్నారు. ప్రతి సచివాలయం వద్ద "డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఫోటో ఫ్రేమ్ ఏర్పాటు" కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎస్సీ ముఖ్య నాయకులను గుర్తించాలని తెలిపారు. పార్టీ శ్రేణులు జిల్లా వ్యాప్తంగా డాఎం బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు ముందుగా రంగులు వేయించి, పూలమాల వేసి, నివాళులర్పించి అక్కడే సమావేశాల నిర్వహణ చేపట్టాలన్నారు. ఈనెల 19న విజయవాడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ, బహిరంగ సభ రాష్ట్ర స్థాయిలో జరుగుతాయని కృష్ణ దాస్ తెలిపారు.

# విద్యార్థులతో వసతి గృహాల సిబ్బంది స్నేహపూర్వకంగా ఉండాలి



**విజయనగరం టౌన్, జనవరి 6, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ శ్రీ కేశలి అప్పారావు విజయనగరానికి చెందిన వెనుక బడిన తరగతులు వసతి గృహాలు సంక్షేమ శాఖ అధికారులుతో సమీక్షా సమావేశం ను స్థానిక మర్రి చెన్నారెడ్డి భవనంలో నిర్వహించారు.ఇటీవల కాలంలో రాష్ట్రంలో అనేక వసతి గృహాలు ను సందర్శించి పరిశీలన చేసి అధికారులు, సిబ్బ0ది, విద్యార్థులుతో మాట్లాడి సమస్యలు ఆరా తీసిన నేపధ్యంలో ఈ విషయాలపై సంబంధిత అధికారులుతో మాట్లాడుతూ వసతి గృహంలో సమతుల్య ఆహారం, మౌలిక సదుపాయాలు,వసతి సదుపాయాలు, త్రాగునీరు,మరుగుదొడ్లు,పరిసరాల పరిశుభ్రత, విద్యుత్ సౌకర్యాలు మొదలగు విషయాల్లో క్షుణ్ణంగా అధ్యయనం చేసి విద్యార్థులు తో మాట్లాడి సమస్యలు తెలుసుకొని తక్షణమే పరిష్కరించమని సంబంధిత అధికారులుకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు సోషల్ మీడియాకు,సెల్ ఫోన్లు కి ,దురలవాట్లకు,చెడు స్నేహాలకు దూరంగా ఉండేటట్లు చూడాలని,పర్యవేక్షణ చేయాలని సూచించారు.విద్యకు మరియు ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ బాలలు విద్య మరియు మెరుగైన ఆరోగ్యం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో వసతి గృహాల్లో ఉంటున్న బాలలుకు అన్ని మౌలిక సదుపాయాలు,నాణ్యమైన సమతతుల్య పౌష్టిక విలువలు తో కలిగిన ఆహారంను అందించడం జరుగుతుందనీ తెలిపారు. వసతి గృహం లోకి కుటుంబ సభ్యులు మినహా ఇతరులను అనుమతించరాదని, నిరంతరం పర్యవేక్షణ చేయాలని,సీసీ కెమెరాలు,ఫిర్యాదులు పెట్టె ఏర్పాటు చేయాలని వసతి గృహం సిబ్బంది విదులు నిర్వాహణలో ఆలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలో జరగబోయే పరీక్షలు కు బాగా ప్రిపేర్ చేయాలని, పరీక్ష సమయంలో ఆరోగ్యం విషయాల్లో జాగ్రత్తగలు పాటించి ప్రణాళికా బద్ధంగా చదివించాలని కోరారు. బాలలు హక్కులు కు భంగం కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల సాధికారిక అధికారి కిడారి సందీప్ కుమార్, .సహాయ సంక్షేమ శాఖ అధికారులు యశోదన రావు,రాజులమ్మ,శ్యామల కుమారి,జిల్లా బాలల సంరక్షణ అధికారి యాళ్ల నాగరాజు వసతి గృహాల సిబ్బంది పాల్గొన్నారు.

# చింతపల్లిలో శాశ్వత ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చేపడతామని చెప్పారు. ఈ ప్రాంతం నుంచి మత్స్యకారులు అధికంగా తమ గుజరాత్ రాష్ట్రానికి ఉపాధి నిమిత్తం వలసలు వస్తున్న విషయం తనకు ఇక్కడికి వచ్చినపుడే తెలిసిందని, మత్స్యకారులు ఉపాధి అవసరాల కోసం వలసలు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే శాశ్వత జెట్టీ ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో మత్స్యకారుల కోసం ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసిన ఏకైక ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడి మాత్రమేనని చెప్పారు.కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖల సహాయమంత్రి ఎల్.మురుగన్ మాట్లాడుతూ సాగర్ పరిక్రమలో భాగంగా గత ఏడాదిన్నర కాలంలో 7 వేల కిలోమీటర్ల తీరప్రాంతంలో పర్యటించడం జరిగిందని చెప్పారు. మత్స్యకారులకు ఉద్దేశించిన పథకాలు క్షేత్రస్థాయిలో వారికి ఏవిధంగా ఉపయోగపడుతున్నదీ తెలుసుకోవడమే యీ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరప్రాంతాల అభివృద్ధికి, బ్లూ ఎకానమీలో భాగంగా చేపట్టిన ఫిషరీస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద అధికంగా లబ్దిపొందిన రాష్ట్రం ఏపియేనని కేంద్ర సహాయ మంత్రి చెప్పారు. కేంద్రం ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన కింద రూ.20 వేల కోట్లతో మత్స్యకారుల కోసం పలు పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. మత్స్యకారుల చేపట వేటకోసం డీప్ సీ ఫిషింగ్ బోట్లను కేంద్రం అధిక సబ్సిడీలతో అందిస్తున్నట్టు మంత్రి వెల్లడించారు. ప్రతి ఒక్క మత్స్యకారుడి వద్ద కిసాన్ క్రెడిట్‌కార్డు వుండాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.జిల్లాలో మత్స్యకారులకు కేంద్ర ప్రభుత్వ పథకాలైన పి.ఎం.మత్స్యసంపద యోజన తదితర పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. జిల్లాలో మత్స్యకారులకు 271 కిసాన్ క్రెడిట్ కార్డులు ఇచ్చామన్నారు. జిల్లాలో రూ.24 కోట్లతో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అది ప్రస్తుతం టెండరు దశలో వుందన్నారు. మత్స్యకారుల ఆదాయం పెంపొందించేందుకు జిల్లాలోని తిప్పలవలసలో 179 మంది మత్స్యకారులతో పైడితల్లమ్మ మత్స్యకార ఉత్పత్తి సంఘం ఏర్పాటు చేశామన్నారు.స్థానిక ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ మత్స్యకారులు పక్కా ఇళ్లు నిర్మించుకొనేందుకు ఒక పథకం ప్రారంభిస్తే బాగుంటుందని సూచించారు. మత్స్యకారుల క్షేమ సమాచారాలు తెలుసుకొనేందుకు, పథకాల అమలు పరిశీలించేందుకు మారుమూల గ్రామాల్లో పర్యటించడం పట్ల హర్షం వ్యక్తంచేశారుమత్స్య పరిశ్రమ రంగంలో, వారి సంక్షేమంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత ప్రదానమంత్రి శ్రీ నరేంద్రమోడి కే దక్కుతుందని రాజ్యసభ ఎం.పి. జివిఎల్ నరసింహారావు అన్నారు. విశాఖలో ఇటీవల బోట్లు దగ్ధమైన సమాచారాన్ని తెలియజేసిన వెంటనే కేంద్ర మంత్రి స్పందించి జిల్లా యంత్రాంగానికి సూచనలు చేశారని పేర్కొన్నారు. ఇక్కడి నుంచి మత్స్యకారులు పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాలకు ముఖ్యంగా గుజరాత్‌కు వలస వెళ్తుంటారని, దీనిని నివారించేందుకు శాశ్వత పరిష్కారం చూపాల్సి వుందని పేర్కొన్నారు.కేంద్ర మత్స్యశాఖ సంయుక్త కార్యదర్శి నీతూ ప్రసాద్, మత్స్యశాఖ డిడి నిర్మలా కుమారి, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, పశుసంవర్ధక శాఖ జె.డి. విశ్వేశ్వరరావు, డిడి రమణ, తహశీల్దార్ భాస్కరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు నడికుదిటి ఈశ్వరరావు, శ్రీకాకుళం జిల్లా బిజెపి అధ్యక్షులు బి.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# పన్ను చెల్లింపు డారులే జాతి నిర్మాతలు

(మొదటి పేజీ తరువాయి)

కియోస్క్ లో వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు మరింత సమాచారం, ముఖ్యమైనదిగా ఉండే చట్టం, ప్రక్రియలో తాజా పరిణామాల గురించి సమాచారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఫిర్యాదుల సులభతరం కోసం ఫిర్యాదు నమోదు కియోస్క్ ఏర్పాటు చేయబడిందని వివరించారు. భవిష్యత్ పన్ను చెల్లింపుదారులకు కియోస్క్ ఆకర్షణీయంగా ఉండేలా బోర్డు గేమ్‌లను కలిగి ఉన్న విద్యా కియోస్క్ పిల్లల కోసం కార్యకలాపాలు నిర్వహించడానికి ప్రత్యేక పిల్లల కార్నర్ చేర్చబడుతుంది. ఇంగ్లీషు, హిందీ భాషల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ పీ - తెలంగాణ ప్రిన్సిపాల్ చీఫ్ కమీషనర్ మిటాలి మధుస్మిత , ఎం. భూపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ చీఫ్ కమిషనర్, (ఒడిశా) ఏ కే. మహపాత్ర, ఆదాయపు పన్ను ప్రధాన కమిషనర్ అతిధులుగా పాల్గొన్నారు. ఆదాయపు పన్ను, పన్ను చెల్లింపుదారుల సేవలు, పన్ను సమ్మతికి సంబంధించిన అవగాహనను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమంలో భాగంగా వీధి నాటకం, పిల్లల కోసం క్విజ్, మ్యాజిక్ షోలు, ఆటలు, పెయింటింగ్ పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదాయపన్ను శాఖ విశాఖపట్నం ముఖ్య కమిషనర్ రాజీవ్ కుమార్ సింగ్, అదనపు కమిషనర్ వోనా శ్రీనివాస రావు, డిప్యూటీ కమిషనర్ ఐ.మధుసూదన రావు, అధికారులు భావ నారాయణ, నాగరాజు, అధిక సంఖ్యలో పన్ను చెల్లింపు దారులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చిన మన మంచి ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించండి



**జలుమూరు, జనవరి 6, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలంలో పెన్షన్ పంపిణి కార్యక్రమం లో ప్రజల కష్టాలు తెలుసుకుని ప్రజల బాగోగులు చూసే మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీ మళ్లీ మనం అందరం గెలిపించుకోవాలని మాజీ మంత్రి నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జలుమూరు మండలంలో వైయస్సార్ పెన్షన్ కానుక, ఇకపై నుండి రూ. 3000 వేల రూపాయలకి పెంపు ఉత్సవకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు,అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చిన మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అందరూ ఆదరించాలని.మళ్లీ గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు 99% నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులకు పెంచిన 3000 రూపాయలు పెన్షన్ డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తుంటారని. వారి కల్లబొల్లి మాటలు ప్రజలెవరు నమ్మవద్దని హితువు పలికారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విజయాన్ని ఎవరు ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తాడేల చంద్రశేఖర్ మాస్టర్ పదవీ విరమణ వీడ్కోలు



**మెలియాపుట్టి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** పెద్ద పద్మాపురం గ్రామపంచాయతీలో ప్రాథమిక పాఠశాల నందు పనిచేస్తున్న తాడేల చంద్రశేఖర్ మాస్టారు 1998 డిఎస్సి లో ఉత్తీర్ణత పొంది ఈరోజు అనగా 6/1/2024 శనివారం పదవీ విరమణ చందడం వలన పెద్ద పద్మాపురం ప్రధానోపాధ్యాయులు ఢిల్లీ శ్వరరావు గారి అధ్యక్షతన వీడ్కోలు సభ నిర్వహించడం జరిగింది అనంతరం కమిటీ సభ్యులు సహకారంతో గ్రామ పెద్దలు సమక్షంలో అంతా కలిసి చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి మాలతి శ్రీధర్, ఎంపీటీసీ ప్రతినిధి ఉర్లన ఋషి, విశ్రాంత ఉపాధ్యక్షులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తల్లి దండ్రులు కమిటీ సభ్యులు నాయకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పండగ వాతావరణం లో పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు

**- ఈ నెల 8న పెంచిన పెన్షన్లు పంపిణీ**

**- ఎంపీపీరామారావు వెల్లడి**



**గరుగుబిల్లి, జనవరి 6, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి పాదయాత్ర చేపట్టిన సమ యం లో పేదలు, వృద్ధులకు ఇస్తున్న పింఛన్ సరిపోవటంలేదని గ్రహించి తాను అధికారంలోకి వచ్చాక దశల వారీగా మూడువే లరూపాయలు పింఛన్ ఇస్తానని ప్రకటించి మాటనిల బెట్టు కున్నారని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మరి యు మండల పరిషత్ అధ్యక్షు లు ఉరిటి రామారావు వెల్లడిం చారు. మండలపరిధిలోని మరుపెంట గ్రామంలో శనివారం స్థానిక విలేకరులతో మాట్లా డారు.ఈనెల8వతేదీన మండల కేంద్రంలో పండుగ వాతావరణం లో వైయస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి,కురుపాంనియో జకవర్గం శాసనస భ్యులు పాముల పుష్పశ్రీవాణి, పార్వతీ పురంమన్యంజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రు చర్ల పరీక్షిత్ రాజులు పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నా రని ఎంపీపీ రామారావు తెలి పారు.ఈమేరకు పింఛన్ కానుక పంపిణీ కార్యక్ర మానికి సర్పం చులు,ఎంపీటీసీలు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్య కర్త లు హాజరుకావాలన్నారు. అదేవిధంగా గ్రామసచివాల యాల కన్వీనర్లు,గ్రుహసార థులు, మరియు వాలంటీర్లు పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరు కోరారు.

# ఎంపీ జీవీఎల్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

విశాఖపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్ :ఈ ఏడాది సంక్రాంతి సంబరాలను విశాఖలో సంప్రదాయబద్ధంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు తెలిపారు. ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో టీం జీవీఎల్ సభ్యులచే భారీ స్థాయిలో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలకు శనివారం ఉదయం ముహూర్తపు రాట పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జీవీఎల్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని సంక్రాంతి సంబరాల ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు.పూజా కార్యక్రమాల అనంతరం జీవీఎల్ నరసింహారావు మీడియాతో మాట్లాడుతూ తెలుగు వారి ప్రధాన సంక్రాంతి పండుగ సంబరాలను ఈ నెల 12 నుండి 15వ తేదీ వరకు విశాఖలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు సాంప్రదాయాల ప్రకారం,గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబంచేలా అందరినీ ఆకట్టుకునేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.సాంప్రదాయ పిండి వంటలు, బోగి మంటలు, సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసుల కీర్తనలు, సాంప్రదాయ నృత్యాలు,గాలిపటాలు తదితరాలతో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహిస్తామని జీవీఎల్ తెలిపారు.ఈ సంబరాల్లో భాగంలోమహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.పలువురు ప్రముఖులు సంబరాల్లో పాల్గొంటారని తెలిపారు.విశాఖ ప్రజలందరూ ఈ సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని తెలుగు సంప్రదాయాలను చాటిచెప్పాలని జీవీఎల్ కోరారు.

# ఇదెక్కడి న్యాయం..

### అరుకు కాఫీ షాప్ తొలగించటం అన్యాయం. గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ

**పాడేరు,జనవరి06,మేజర్ న్యూస్:**అల్లూరి సీతారామరాజు జిల్లా. పాడేరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ ) కార్యాలయం ఎదుట గిరిజన సహకార సంస్థ, (జిసిసి) ద్వారా ఏర్పాటు చేసిన అరకు కాఫీ షాప్ ను



తొలగించాలని పాడేరు ఐటిడిఏ పిఓవి. అభిషేక్ క్రింద స్థాయి అధికారులకు ఆదేశాలనుజారీ చేయడం ఎంతవరకు సమంజసమని, ఇదెక్కడి న్యాయమని తక్షణమే జారీ చేసిన ఆదేశాలు వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అయన నాడొక ప్రకటనవిడుదల చేస్తూ..ఏదోఒక కారణాము బుచ్చిగా చూపి అరకు కాఫీ షాప్ ను వెంటనే తొలగించమని ప్రాజెక్టు అధికారి, ఆదేశాలు ఇవ్వటం వెనక ఏదో కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేస్తున్నామన్నారు. అది తక్షణమే ఉపసంహరించుకోవాలని, అంతర్జాతీయంగా మంచి పేరు ప్రఖ్యాతలు, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన అరకు కాఫీ షాప్ తొలగించడాన్ని పాడేరు ఐటీడీఏ పీవో పునరాలోచించాలని , గతంలో పాడేరు ఐటీడీఏ పీఓ గా పనిచేసిన సలిజామల వెంకటేశ్వర్లు ఒక మంచి ఉద్దేశంతో అందరికీ అందుబాటులో ఉండేలాగా అరకు కాఫీ షాప్ ఏర్పాటు చేయడం జరిగిందని, పాడేరు ఐటిడిఏ పనుల నిమిత్తం సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ఆదివాసులకు ఓ గంట సేద తీర్చుకొని అధికారులకు తమ బాధలు చెప్పుకోడానికి కోసం దరఖాస్తులు రాసుకోవాలన్న, అధికారులు లేని సమయంలో గంట రెండు గంటలు బయట వెయిట్ చేయాడానికి అరకు కాఫీ పాయింట్ ఎంతగానో ఉపయోగపడుతుందని,ఐటిడిఏ లో పని చేస్తున్న అధికారుల సైతం ఇక్కడే వచ్చి కాఫీ తాగుతున్నారని అటువంటి ఉపయోగ పడే దాని కాదనడం




విడ్డురంగా ఉందని తెలిపారు.స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రజలు, స్థానిక ప్రజలు గిరిజన సహకార సంస్థ అందించే నాణ్యమైన కాఫీని త్రాగుతున్నారని . జిసిసి ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేస్తున్నారని . ఈ కాఫీ షాప్ లో గిరిజన ఉద్యోగులే బాధ్యతలు నిర్వహిస్తున్నారని,ఏదో కారణాల తో జిసిసి కాఫీ షాప్ ను అక్కడ నుంచి తొలగించమని జిసిసి వారిని కోరడం సమంజసం కాదని. అది ప్రభుత్వ సంస్థ అయిన జిసిసి ని మరింత ప్రోత్సహించి జిసిసి కాఫీ షాపును యధావిధిగా కొనసాగించాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.తొలగింపే ప్రదానం అనుకొంటే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చంటిబాబు, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగన్వాడీ సమ్మె పై ఎస్మా ప్రయోగిస్తూ జీ ఓ 2 విడుదల దుర్మార్గం.

### - సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు.



అనకాపల్లి రూరల్, జనవరి 6, మేజర్ న్యూస్: న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం కోసం 26 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు మీద రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగిస్తూ జీ ఓ నంబర్ 2 విడుదల చేయడం చాలా దుర్మార్గం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే వేయి రూపాయలు పెంచుతామని ఇచ్చిన హామీ అమలు చెయమని అడిగితె ఎస్మా ఎలా ప్రయోగిస్తారాని దొరబాబు ప్రశ్నంచారు. న్యాయమైన డిమాండ్స్ కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ప్రయోగించిన ఎస్మా వెనుకకు తీసుకోవాలని ముఖ్యమంత్రి ని డిమాండ్స్ చేశారు. అంగన్వాడీ సమ్మె వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలిగితే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని దొరబాబు హెచ్చరించారు.

## అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం జారీ చేయడం సరి కాదు

### సిపిఐ(యం) రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండించింది



పాడేరు:జనవరి 06:మేజర్ న్యూస్:గత 26 రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మెను నిషేదిస్తూ ఎస్మా చట్టపరిధిలో కితీసుకు రావడం సమంజసం కాదని దీని సి పిఐ (యం )తీవ్రంగా కండిస్తుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి. అప్పల నర్సయ్య ఒక ప్రకటన లో తెలిపారు. శనివారం నాడొక ప్రకటన విడుదల చేస్తూ సమ్మె ను అత్యవసర సేవా క్రింద తీస కొచ్చి ఎస్మా క్రిందకు తీసుకొచ్చి ఇబ్బందులకీ గురి చేయడం అప్రజాస్వామికమని,సమస్యలు పరిష్కరించకుండాసమ్మె నిషేదిస్తూ, సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం దుర్మార్గమని,న్యాయబద్దమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్చిన్నం చేయాలనుకోవడంఅభ్యంతరకరమని, రాష్ట్ర ప్రభుత్వం మోడీ కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లోఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నదని,ఇదే వైఖరి కొనసాగితే జరిగేపరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ చర్యను కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు,పార్టీలు, ప్రజాతంత్ర వాదులు ఖండిరచ`వలసిందిగా సిపిఐ (యం) విజ్ఞప్తిచేస్తున్నదని,సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు అండగా నిలబ దవలసిందిగా ప్రజలకుసిపిఐ(యం) పార్టీ విజ్ఞప్తి చేస్తున్నదని ఆ ప్రకటనలో కోరారు.

## డాన్స్ చేస్తూ అంగన్వాడీల ఆందోళన.



దుంబ్రిగుడ మేజర్ న్యూస్:-సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ కార్మికులు చేపడుతున్న సమ్మె శనివారం 27వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని హైవే రోడ్డు యూనియన్ బ్యాంక్ జంక్షన్ వద్ద అంగన్వాడీ కార్మికులు డ్యాన్స్ చేస్తూ వినుత్న రీతిలో తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేశారు . అంగన్వాడి కార్మికులు చేసిన డ్యాన్సును రోడ్డు గుండా రాకపోకలు సాగించిన వాహనదారులు స్థానికులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కే కొండమ్మ ,జి పవిత్ర, సత్యవతి ,అంగన్వాడి కార్మికులు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభిజిత్ కార్మికులకు పాత పద్ధతిలో పనులు కల్పించాలని పరిశ్రమ గేటు వద్ద సీఐటీయూ ఆందోళన

అచ్యుతాపురం జనవరి 6 మేజర్ న్యూస్..అచ్చుతాపురం ఎస్ ఈ జెడ్ పరిధి లోగల అభిజిత్ కార్మికుల న్యాయమైన సమస్య పరిష్కరించాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. అభిజిత్ కార్మికులు నాలుగురోజులుగా విధులు బహిష్కరించి పరిశ్రమ గేటు ముందు నిరసన తెలియజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము మాట్లాడుతూ అభిజిత్ పరిశ్రమలో పరి శ్రమ అభివృద్ధి కోసం తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులకు పరిశ్రమ యాజమాన్యం ఈనెల రెండవ తేదీ నుండి నెలకు 20 రోజులు మాత్రమే విధులకు రావాలని పరిశ్రమ యాజమాన్యం ప్రకటించడం చట్ట విరుద్ధం 20 రోజులు పనితో కుటుంబాలను పోషించడం చాలా కష్టదాయకం కాబట్టి కార్మికులకు పాత పద్ధతిలో పనులు కల్పించి కార్మికుల న్యాయమైన సమస్యని వెంటనే యాజమాన్యం పరిష్కరించి అక్రమ నోటీసులను



వెనక్కి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అచ్చుతాపురం మండల కన్వీనర్ కే సోమనాయుడు అభిజిత్ కార్మికులు శ్రీను ,రాంబాబు, చక్రధర్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఎస్మా ప్రయోగించిన భయపడం

## అంగన్వాడీలకు సిఐటియు అండగా ఉంటాం



**పాడేరు:జనవరి 06,మేజర్ న్యూస్ :**అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం-2 జారీ చేయడాన్ని సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందరరావుతీవ్రంగా ఖండించారు.తక్షణమే జివో ను ఉపసంహరించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలనిఅయన డిమాండ్ పరిష్కరించాక వారి సమ్మె దిక్షలను రాష్ట్రా ప్రభుత్వం ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదించడం అప్రజాస్వామికమని ఆయన ప్రభుత్వం పై మండి పడ్డారు. సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం దుర్మార్గమన్నారు. న్యాయబద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్చిన్నం చేయాలనుకోవడం అభ్యంతరకరమైనదని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం మోడీ కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లోనడుస్తూ ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నదని అన్నారు.ఇదే వైఖరి కొనసాగితే రాబోయేరోజుల్లో జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నిరంకుశ చర్యను కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, పార్టీలు, ప్రజాతంత్ర వాదులు ఖండించవలసిందిగా విజ్ఞప్తి చేస్తునమన్నారు.26 వ రోజుల దీక్షలో జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి, చిన్నారి, ఛాయాదేవి,అంబికా, సత్యవతి, జయ,కుమారి కార్మికులు పాల్గొన్నారని అన్నారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని కాలం చెల్లింది

### టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం



పాడేరు:జనవరి 06:మేజర్ న్యూస్ :వైసీపీ ప్రభుత్వాన్ని గద్దింపడమే లక్ష్యమని ఇక కాలం చెల్లిందని తెదేపా రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం అన్నారు. శనివారం పాడేరు మండలం ఉబ్బెడు పుట్టు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం జనసేన నాయకులతో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రాభివృద్ధి, ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశం ప్రభుత్వం హాయంలోనే సాధ్యం అని, చంద్రబాబు ప్రకటించిన భవిష్యతు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల అమలు ప్రజలకు బంగారు భవిష్యత్తు అందిస్తుందన్నారు. సీఎం జగన్ ఒక్క ఛాన్స్ అంటూ నమ్మించి జనం గొంతు కోశారని ప్రజల ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన సంకీర్ణ ప్రభుత్వం వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో తాంగుల శివ పూజారి మత్స్యరాజు నాయుడు జనసేన భూత్ ఇంచార్జ్ సుర్ల సుమన్ మండల నాయకులు ముదిలి సుబ్బారావు బద్నేని నాగరాజు కొర్ర రాజా... మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రకాష్ డిగ్రీ కళాశాలకు నేక్ "ఏ" గ్రేడ్.



పాయకరావుపేట డిసెంబర్ 6 మేజర్ న్యూస్.శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ శ్రీ ప్రకాష్ అకాడమీ అఫ్ కంప్యూటర్స్,ఎలక్ట్రానిక్స్ %ఙ% సైన్సెస్ డిగ్రీ కళాశాల కు నేక్ నేషనల్ అసెస్మెంట్ మరియు అక్రిడిటేషన్ కౌన్సిల్ "ఏ" గ్రేడ్ లభించిందని విద్యా సంస్థల అధినేత సి.హెచ్.వి.కే. నరసింహారావు తెలిపారు.కళాశాలలో ఉన్న అన్ని ప్రమానాలను పరిగణనలోనికి నేషనల్ అసెస్మెంట్ మరియు అక్రిడిటేషన్ కౌన్సిల్ ఎన్.ఏ.ఏ.సి నిర్వహించిన కఠినమైన మూల్యాంకన ప్రక్రియను అనుసరించి, 3.11 సి.జి.పి.ఏ తో జాతీయ స్థాయిలో "ఏ" గ్రేడ్ ఇవ్వటం జరిగిందని మన ప్రాంతంలో నేక్ "ఏ" గ్రేడ్ గుర్తింపు పొందిన ప్రథమ డిగ్రీ కళాశాల అని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కళాశాల సిబ్బందిని మరియు విద్యార్థులను అయన అభినందించారు.ఈ గుర్తింపు పొందడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు తమను మరింత ఉన్నతంగా భావితరాల అభ్యున్నతికై కృషి చేసేలా ప్రేరణనిస్తుందని తెలిపారు

## పిసినికాడ పంచాయతీ బీఅర్టి కాలనీలో వై ఏపీ నీడ్స్ జగన్.

అనకాపల్లి రూరల్, జనవరి 6, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలోని పిసినికాడ పంచాయతీ బీ అర్ టి కాలనీ గ్రామంలో దగ్గర వై ఏపీ నీడ్స్ జగన్ ప్రోగ్రాం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద, మండల పార్టీ ఉపధ్యక్షుల నొట్ల శ్రీనువాసు, సర్పంచ్ యల్లపు వెంకట రమేష్, ఎంపిటిసి మొల్లేటి హైమ శివాజీ హాజరై మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ప్రారంభించి ఆ గ్రామంలో జరిగినటువంటి సంక్షేమ పథకాల ద్వారా ఏ పథకానికి ఎంత ఖర్చు పెట్టారని వివరాలను బోర్డుపై పొందుపరిచి, గ్రామ ప్రజలతో జగనే మళ్లీ ఎందుకు ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రి అవ్వాలని వివరాలను ప్రతి ఒక్కరికి తెలియజేసారు. అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని జగనన్న ఇచ్చే పథకాల అమలు తీరును అభినందించారు. అలాగే సాయంత్రం ఐదు గంటలకు వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శోభా రాణి, పద్మ, దాడి రామ త్రినాధ్,




దాడి రామకోటి, ద్వారపురెడ్డి ఈశ్వర రావు, పెదిసెట్టి రమేష్, నీలకంఠ లక్ష్మి, ఈ ఓ పీ ర్ డి ధర్మారావు, ఎంఎల్ఓ మణింద్ర, వాలంటీర్లు, గ్రామ కార్యదర్శి, గృహసారథులు, గ్రామ ప్రజలు, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపాలెంలో అయోధ్య రాముని అక్షింతలు ఘనంగా ఊరేగింపు:



అచ్చుతాపురం జనవరి 6 మేజర్ న్యూస్..శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం అయోధ్యలో భవ్యమైన రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య రాముని అక్షింతలు వితరణ కార్యక్రమం శ్రీకారం చుట్టారు. విశ్వవ్యాప్తంగా 2024 జనవరి 1 నుండి 15 వరకు జరిగే శ్రీరామ పూజిత అక్షింతలు వితరణ కార్యక్రమాన్ని శనివారం అంగరంగ వైభవంగా కళశాలతో రామన్నపాలెం రామాలయం నుండి ప్రధాన వీధుల్లో తిరుగుతూ కొత్త రామన్నపాలెం ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా పూజామందిరము లో ఉంచుకొని ప్రతిరోజు శ్రీరామ్ జయరామ్ జయ జయ రామ్ అను మంత్రము పఠిస్తూ పూజించాలని ఈ నెల 22 వ తేదీన జరుగు ప్రాణప్రతిష్ట కార్యక్రమం మీ సమీప రామాలయాలలో జరుగు సామూహిక పూజాకార్యక్రమాలు లో పాల్గొని టివీ లో ప్రత్యక్ష ప్రసారం తిలకించాలని సాయంత్రం ప్రతీ ఒక్కరు పూజా మందిరంలో రెండు, గుమ్మానికి ఇరువైపులా రెండు, తులసి కోట దగ్గర ఒకటి మొత్తం 5 దీపాలు వెలిగించి అనంతరం ఇంటిల్లిపాదీ అక్షింతలు తలపై వేసుకోవాలని ధర్మ రక్షా సమితి సభ్యులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రామన్నపాలెం గ్రామ సర్పంచ్ ధర్మిరెడ్డి నాయుడు బాబు, డీలర్ ధర్మిరెడ్డి సుబ్రహ్మణ్యం, ధర్మి రెడ్డి రాము, లాలం సత్తిబాబు, సమరసతా సేవా ఫౌండేషన్ యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, సంయోజక్ బి వి రమణ మాస్టార్ గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపిన అంగన్వాడీలు



దేవరాపల్లి, జనవరి 6 (మేజర్ న్యూస్ ) : తమ సమస్యలు పరిష్కరించాలని అంగనవాడీలు మోకాళ్లపై నిలబడి వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్స్ వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని చేస్తున్న సమ్మె శనివారం నాటికి 26వ రోజుకి చేరుకుంది.ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ ఐసిడిఎస్ బడ్జెట్ ను పెంచాలని, ప్రీస్కూలను బలోపేతం చేయాలని, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు అందజేయాలని, అంగన్వాడీలకు కనీసం వేతనం ఇవ్వాలంటూ పలు నినాదాలు చేశారు. ఈ దీక్షలకు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న, బి.టి దోర నిలిచారు .ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి జి.వరలక్ష్మి, పి. కన్నతల్లి, సన్యాసమ్మ, కె. కోమలి, చెల్లయ్యమ్మ, జయ, రమణమ్మ, మండల అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## ఎమ్ ఇఓ కార్యాలయం వద్ద టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయులు రక్త దాన కార్యక్రమం



అచ్యుతాపురం జనవరి 6 మేజర్ న్యూస్..అచ్యుతాపురం మండల కేంద్రంలో ఎంఈఓ ఆఫీస్ సమావేశం మందిరం నందు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అచ్యుతాపురం మండల శాఖ నిర్వహించు "రక్తదాన శిబిర "కార్యక్రమాన్ని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పాకలపా టి రఘు వర్మ సందర్శించి ఇలాంటి సామాజిక కార్యక్రమాలలో ఉపాధ్యాయులు పాల్గొని సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ఆయన రక్తదానం చేసిన ఉపాధ్యాయులను అభినందించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీ సి ఆర్ కే దేవ రాయల్ విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పడంతో పాటు ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు పాల్గొని తమ ప్రవృత్తిని చాటాలని ఆయన కొనియాడారు .ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి వెంకటపతి రాజు గారు మాట్లాడుతూ తాను అనేకసార్లు రక్తదానం చేయడంతో పాటు అవయవదానం కూడా చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అనకాపల్లి జిల్లా ఏ .పి .టి.ఎఫ్ ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ గారు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల పదిమంది ప్రాణాలు కాపాడుతూ మరియు చేసిన వాళ్లు కూడా ఆరోగ్యంగా ఉంటారని రక్తదానం చేసిన ఉపాధ్యాయులను అభినందించారు . ఈ కార్యక్రమం "అమ్మ బ్లడ్ సెంటర్ "-గాజువాక, వారు 25 మంది ఉపాధ్యాయులు మరియు స్వచ్ఛందంగా వచ్చిన యువకులు యొక్క రక్తమును సేకరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎన్ .వి సూర్యనారాయణ, ఏపిటీఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పట్నాల నాగేశ్వరరావు, ఎం .నరసింహమూర్తి, ఎమ్ సరల దేవి, ఫాతిమా మోబిన్ కె. ప్రోత్సాహిని.కె. సత్యనారాయణ, నక్కా అప్పల నాయుడు, రెడ్డి కృష్ణ,కె. శాస్త్రి,వి. రామశర్మ ,నిజాముద్దీన్, సోము నాయుడు ఎక్స్, అర్జున్ రావు,వై.బి.నాయుడు తీగల శివాజీ ఎస్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత పరిష్కారం చూపకపోతే బలన్మరణమే శరణ్యం

### - పెదగంగవరం రైతులు ఆర్తనాదం- నేటి నుంచి రిలే దీక్షలు ప్రారంభం

### - ప్రభుత్వమే న్యాయం చేయాలని విజ్ఞప్తి

దేవరాపల్లి / అనంతగిరి, జనవరి 6 (మేజర్ న్యూస్) : ఏళ్ల తరబడి రాజ్యాంగ పరమైన హక్కులు కలిగి ఉన్న తమకు, గిరిజన సంఘాల నాయకులు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారుల ద్వంద వైఖరి కారణంగా నేటికి ఎటువంటి లబ్ధి పొందలేకపోతున్నామని ప్రభుత్వం తక్షణమే తమకు శాశ్వత పరిష్కారం చూపకపోతే చివరికి బలన్మరణమే శరణ్యమని అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం, పెద గంగవరం రైతులు ఆర్తనాదం చేశారు. మండల కేంద్రం దేవరాపల్లికి సమీపంలో ఉన్న పెదగంగవరం శ్రీరామ రైతు సంక్షేమ సంఘం నాయకులు, రైతులు శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.1847 నుంచి పెదగంగవరం ప్రాంతంలో నివాసం ఉంటూ, తమ భూములపై సర్వహక్కులు కలిగి ఉన్న 1/70 చట్టాన్ని అడ్డం పెట్టుకొని గిరిజనేతరులమంటూ తమకు దక్కవలసిన ఆధారాలను దక్కనివ్వకుండా నాటి నుంచి నేటి వరకు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ సాగు భూములను వదిలి, అనేకమంది రైతులు గ్రామం వదిలి వలస బాట పట్టారని, సుమారు 30 మంది రైతులు మనస్థాపానికి గురై అమరులయ్యారని రైతులు విలేకరుల ముందు కన్నీటి పర్యంతమయ్యారు. మా సమస్యను 2010, 2012 లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన తమ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్నయి.. ఉన్నతాధికారులు బదిలీ అవుతున్నారు తప్ప తమను పట్టించుకోకపోవడం శోచనీయమని రైతులు విచారం



వ్యక్తం చేశారు. తమ హక్కులను కోల్పోతున్నాం అన్న భయంతో లక్షలాది రూపాయలు వెచ్చించి కోర్టుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగడం తప్ప తమకు న్యాయం జరగలేదన్నారు.హక్కులు ఒకరివి..ఆశలు మరొకరివి.. అన్న చందంగా ట్రైబల్ వెల్ఫేర్ ఉన్నతాధికారులు దొంగ వైఖరి విధానాలు వలన చట్టపరమైన హక్కులు పొంది ఉన్న నేటికీ తీవ్రంగా నష్టపోతున్నామని బోరున విలపించారు. మేము ప్రభుత్వాలకు వ్యతిరేకం కాదని, సామరస్య ధోరణిలో న్యాయపోరాటం చేస్తామని, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చి తమ సమస్యలు తెలుసుకుని 300 మంది కుటుంబాలకు న్యాయం చేస్తారని శ్రీరామ రైతు సంక్షేమ సంఘం నాయకులు కోటాన వెంకటరమణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ, అధికార యంత్రాంగం తమ ఆధారాలను పరిశీలించి మా సమస్యకు పరిష్కార మార్గం చూపించాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో కోటాన ఆక్కునాయుడు, తోట దేముడు,కొట్టాన రాము, మిడతాడ శ్రీను, ద్వరపురెడ్డి అప్పలనాయుడు, గవిరెడ్డి దేవుళ్ళు (సింహ)తదితరులు పాల్గొన్నారు.

## అరకులో పింఛన్లు పంపిణీ.



దుంబ్రిగుడ మేజర్ న్యూస్:- ప్రభుత్వం నూతనంగా పెంచిన రూ 3వేలు పింఛన్లను మండలంలోని అరకు పంచాయతీలో ఆ పంచాయతీ సర్పంచ్ జీ శారద, ఎంపిటిసి ఎల్ వరహాలమ్మ లబ్ధిదారులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయోవృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఆర్థికంగా ఆసరా కల్పించడానికి ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా పింఛన్లను రూ 3 వేలకు పెంచిందని చెప్పారు. వైసిపి ప్రభుత్వం అన్ని రకాలుగా సామాన్య , మధ్యతరగతి ప్రజలను ఆదుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంఘం మాజీ అధ్యక్షులు సంజీవరావు



ఆనందపురం,జనవరి 6 మేజర్,న్యూస్ మండలంలో పెద్దిపాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మండల మాజీ నీటి సంఘం అధ్యక్షులు కూరాకుల సంజీవరావు శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆయన లేని లోటు పార్టీకి అలాగే కుటుంబానికి పెద్ద దిక్కుని కోల్పోయామని కుమారుడు వెంకటేష్ తెలిపారు.

# ఆంధ్రా విశ్వవిద్యాలయంలో తొలి దళిత మహిళా వీ సీ సమత కు తీవ్ర అవమానం

**ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగే సౌత్ జోన్ విశ్వవిద్యాలయాల యూత్ ఫెస్టివల్ కు పిలవకుండా అవమానం**
**ఇందుకు బాధ్యులైన మాజీ విసి ప్రసాద్ రెడ్డి ఆయన నియమించిన రిజిస్ట్రార్ స్టీఫెన్ లను తొలగించాలి**
**వారిద్దరి పై ఎస్ సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి**
**జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్**




విశాఖపట్నం, జనవరి 6 మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒకపక్క నా ఎస్సీలు నా బీసీలు నా ఎస్టీలు అని వారికి పెద్ద పీట వేస్తూనే మరో పక్క ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తొలి దళిత మహిళ విసి ఆచార్య సమతకు తీరని అవమానం, అపచారం జరుగుతోంది. నవంబర్ 24 వ తేదీన సమత ఇన్చార్జి వీ సీ గా ప్రసాద్ రెడ్డి స్థానం లో నియమితులయ్యారు. అయితే అప్పటి నుంచి రిజిస్ట్రార్ ఎం జేమ్స్ స్టీఫెన్ నేతృత్వం లోని ప్రసాద రెడ్డి వర్గం ఆమెను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లా ఇన్చార్జి గా పనిచేసిన విజయ సాయి రెడ్డి కి కుడి భుజంగా వ్యవహరించిన అప్పటి వీ సీ ప్రసాద్ రెడ్డి పార్టీ నేతలా వ్యవహరించారు. విశ్వ విద్యాలయం ను ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసుగా మార్చారు. విజయ్ సాయి రెడ్డి మద్దతుతో ఆయన నిబంధనలకు విరుద్ధంగా , నియంతలా చలరగిపోయారు. విశ్వవిద్యాలయానికి వచ్చి తనకి పాదాభివందనం చేసిన వాళ్ళకే ప్రభుత్వం లో నామినేటెడ్ పదవులు వచ్చేలా చక్రం తిప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు విద్యాసంస్థలలో పని చేస్తున్న వారిని విశ్వవిద్యాలయం కీలక పదవులలో నియమించారు. ఆ విధంగా నే విశ్వవిద్యాలయంతో సంబంధం లేని స్టీఫెన్ను తీసుకువచ్చి నిబంధనలకు విరుద్ధంగా రిజిస్టర్ గా నియమింప చేశారు. ఇన్చార్జి వీ సీ గా సమత నియామకం జరిగినప్పటి నుంచి మాజీ విసి ప్రసాద్ రెడ్డి అండదండలతో రిజిస్ట్రార్ స్టీఫెన్ ఆమెను పట్టించుకోవడం మానేశారు. వీ సీ గా తిరిగి ప్రసాద్ రెడ్డి వస్తారని ప్రచారం చేస్తూ వీ సీ ని గుర్తించలేదు. రిజిస్టర్ వీ సీ చాంబర్ కి వెళ్లకపోగా, వీ సీ చాంబర్ కి వెళ్లే వారిని పై నిఘా పెట్టి వేధించడం ప్రారంభించారు. తాజాగా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్ కు వీ సీ ని ఆహ్వానించలేదు. తానే వీ సీ ని కాదని కార్యక్రమం చేసేశారు. వీ సీ కి తెలియకుండా కమిటీలు వేసి శుక్రవారంనాడు హడావుడిగా ఫెస్టివల్ ప్రారంభించారు. 23 విద్యాలయాలకు చెందిన 800 మంది ఈ ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్గొన్నారు. ఇందులో వీ సీ పాల్గొనలేదు. ఇందుకు కారణం ఆమెకు సమాచారం లేకపోవటమే. ఆంధ్ర ఆ విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ భారీ కార్యక్రమానికి విద్యాలయం వీ సీ ని పక్కన పెట్టడం ద్వారా ప్రసాద్ రెడ్డి నేతృత్వంలోని రిజిస్టార్ స్టీఫెన్ బృందం పెద్ద తప్పే చేసింది. వీ సీ దళిత మహిళకు కావడం వల్లే ఇలా చేశారనే భావం కలుగుతుంది. ముఖ్యమంత్రి దళితుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే ఆ పార్టీ పేరు తో రాజకీయాలు చేసే ప్రసాద్ రెడ్డి బృందం దళితులకు అవమానించడం ద్వారా నేరానికి పాల్పడ్డారు. పార్టీ నుంచి బయటకు వెళ్లిన ఎం ఎల్ సీ వంశీ కృష్ణ యాదవ్, సీనియర్ నేత సుధాకర్ తదితరులు వీ సీ ప్రసాద్ రెడ్డి కారణం గానే పార్టీ ని వీడి నట్లు విలేకరుల సమావేశంలో ప్రకటించారు. దీన్ని బట్టి అర్థమౌతుంది ప్రసాద రెడ్డి, స్టీఫెన్ బ్యాచ్ ఎంత నీచ రాజకీయాలు చేస్తుందో అన్నదిముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కి, సాటి దళిత హెూం మంత్రి తానేటి వనిత కు చట్టాల పట్ల, దళితుల పట్ల ఏ మాత్రం గౌరవం వున్నా వెంటనే ప్రసాద్ రెడ్డి, స్టీఫెన్ లపై ఎస్ సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. వెంటనే వారిని విశ్వవిద్యాలయం నుంచి భర్తరఫ్ చేయాలి. ఇన్చార్జి వీ సీ సమత ను పూర్తిస్థాయి వీ సీ గా నియమించి స్వతంత్రంగా పని చేసే అవకాశం కల్పించాలి అని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమం లో ప్రాంతీయ సమన్వయ కర్త త్రివేణి, పోతు వెంకట ప్రసాద్, తెలుగు లక్ష్మి పాల్గొన్నా

## మత్స్యకార కుటుంబాలకు మద్దతుగా ఉందాం

**- బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి.**



అనకాపల్లి రూరల్, జనవరి 6, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని మత్స్యకార కుటుంబాలకు మంచి విద్య, ఆరోగ్య సౌకర్యాలు ఏర్పాటు చేసి మత్స్యకార కుటుంబాలకు మద్దతుగా ఉందామని ప్రముఖ సంఘ సేవకులు, బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి బైరా అన్నారు. నేటి దిన పత్రిక సూర్యతో ఆయన శనివారం మాట్లాడుతూ మత్స్యకారుల కోసం జెట్టిలు నిర్మాణము, డీజిల్ సబ్సిడీ, కోల్డ్ స్టోరేజీ, ఆధునిక మార్కెటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడటానికి షెల్టర్లు కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేద్దామని, మత్స్యకారులకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు ఏర్పాటు, మత్స్యకార కుటుంబాల జీవన ప్రమాణాలను పెంచి వారిని సమాజంలో ఉన్నత స్థానానికి తీసుకురావడానికి కృషి చేద్దామని ఆయన అన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కిట్లను అందజేసిన కెల్ల



ఆరిలోవ, జనవరి 6, మేజర్ న్యూస్ జీవీఎంసీ 13వ వార్డు పరిధి సచివాలయం 12, పైనాపిల్ కాలనీ లో ఆడుదాం ఆంధ్ర క్రికెట్, వాలీబాల్, షటిల్ కిట్లను వార్డు ఇంచార్జ్కెల్ల సత్యనారాయణ చేతుల మీదగా శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీలు, సచివాలయం కన్వీనర్లు కొల్లూరుసుబ్బారావు పాండ్రంకిశ్రీను పిల్లి వీర్రాజు, బేతా దుర్గారావు బంగారమ్మ మస్తాన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవంతి శ్రీనివాసరావు చొరవతో శరవేగంగా జరుగుతున్న చిల్లపేట చెరువు అభివృద్ధి పనులు



తగరపువలస జనవరి 6 మేజర్ న్యూస్... భీమిలి నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ రావు చెరువు అభివృద్ధి కొరకు 6 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దీనికి సంబంధించిన పనులను ఈరోజు భీమిలి జోనల్ కమిషనర్ రాము పరిశీలించడం జరిగింది. వారితో పాటుగా వైసిపి నాయకులు జిల్లా సెక్రెటరీ జీరు వెంకటరెడ్డి, రెండో వార్డ్ ప్రధాన కార్యదర్శి శిల్లా వంశీ రెడ్డి, బీసీ సెల్ నాయకులు నమ్మి మాధవరావు, సీనియర్ నాయకులు చిల్లా గణేష్ రెడ్డి, సీనియర్ నాయకులు చిల్ల బాబాయ్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ బూర వెంకట అప్పారావు, సీనియర్ నాయకులు పీతల రాజారావు పాల్గొన్నారు

## గుడిలోవవిజ్ఞాన విహారాలోవైజ్ఞానిక ప్రదర్శనలు



ఆనందపురం,జనవరి 6 మేజర్ న్యూస్:మండలంలో విజ్ఞానవిహార గుడిలోవ 44వ వార్షికోత్సవ సందర్భంగా శనివారం నాడు జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల ఆలోచనలను, ఈ సంవత్సరం కళావైజ్ఞానిక ప్రదర్శనలు ఆర్యసమాజ స్థాపకుడు సత్యార్థ ప్రకాశ రచయిత స్వామి దయానంద సరస్వతికి ప్రముఖ ప్రాచీన గణిత శాస్త్రజ్ఞుడు రచయిత అయిన బౌద్ధాయన శుల్బ సూత్రకు అంకితమివ్వడం జరిగిందని, ప్రస్తావించారు విశాఖపట్టణం కాలేజి ఆఫ్ ఆర్ట్స్, ఏయు ప్రధానాచార్యులు ప్రొ.ఏ.వి.నరసింహారావు కళావైజ్ఞానిక ప్రదర్శనలను ప్రారంభించారు. కళల పట్ల, సంస్కృతి పట్ల, తోటి మానవుల పట్ల మమకారం కలిగి ఉండాలని, విద్యార్థులకు తెలియజేశారుఈ వైజ్ఞానిక ప్రదర్శనలలో గగన్యాన్ భవిష్యత్తులో మానవులను అంతరిక్షంలోకి పంపే రాకెట్ నమూనా, హైపర్ సోనిక్ మిస్సైల్ (బ్రహ్మోస్) నమూనా, ఐ. ఎన్.ఎస్ ఇంఫాల్ ఈ మధ్యనే ప్రారంభింపబడిన యుద్ధ నౌక నమూనా, గణిత సమస్యలు సులభంగా పరిష్కరించుకోగలుగుతారని చూపించే నమూనాలు, జామెట్రీలో బౌద్ధాయాన శుల్బ సూత్రాలు, పారాసెట్మాల్టాబ్లెట్ ఉపయోగాలు, వాటిలో కలిసే రసాయనాలు, తెలుగు భాషా క్రీడలు, శబరిమల అయ్యప్పస్వామి ఆలయం నమూనా, సంస్కృతంలో మాహేశ్వర సూత్రాల ద్వారా వ్యాకరణం, భాష పుట్టుక పుర్వోత్తరాలు, ప్రాచీన భారతీయ పరంపర సంస్కృతిని తెలియజేసే ప్రదర్శనలు, వివిధ సంగీత వాయిద్య పరికరాలు, 250 మంది విద్యార్థుల వివిధ చిత్రకళా ఫోటోలు ( ఆర్ట్, క్రాఫ్ట్, ˇప్పర్), సాంఘిక శాస్త్రంలో వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బాలికాశిక్ష విద్యలో 5 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు వివిధ రకాలైన కళాత్మక వస్తువులు సంప్రదాయంలో భాగమైన వివిధ అలంకరణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి విజ్ఞానవిహార డైరక్టర్, అధ్యక్షులు, కార్యదర్శి, ఇతర కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 10 వ వార్డులో కొత్త పెన్షన్లు పంపిణీ

**- మాజీ కార్పొరేటర్, వార్డు ఇంచార్జ్ జగ్గు పిల్ల అప్పలరాజు**
**కోట్లాది ప్రజల గుండెచప్పుడు "జగనన్న"**



ఆరిలోవ, జనవరి 6, మేజర్ న్యూస్పెన్షన్ పెరిగింది... ధైర్యం పెరిగింది. అవ్వ తాతలకు రూ. 3 వేలు పెంచి టెన్షన్ లేకుండా ఇంటి వద్దకే వాలంటరీలతో పంపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందనీ వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి , మాజీ కార్పొరేటర్ జగుపిల్ల అప్పలరాజు అన్నారు. పదవ వార్డు 24, 25వ సచివాలయం పరిధిలో ప్రభుత్వం అవ్వదాతలకు ప్రతినెలా ఇచ్చే పెన్షన్లతో పాటు మరికొన్ని కొత్త పెన్షన్లు అందజేయడం జరిగింది. కోట్లాది ప్రజల గుండెచప్పుడు విన్న నేతగా వాలంటరీ వ్యవస్థను ప్రణాళికగా వేశారన్నారు. గత ప్రభుత్వంలో చాలీచాలని పెన్షన్లు అవ్వతాతలకు నానా అవస్థలు పెట్టి క్యూలో ఉంటే వస్తాదో రాదో అన్న టెన్షన్ ఉండేది అన్నారు . జగన్ మళ్లీ సి.ఎం అవ్వాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. జగన్ పాలన శ్రీరామ రాజ్యం తలపిస్తుందన్నారు. ప్రజల సేవే ఆనందంగా జగన్ భావిస్తున్న జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. టీడీపీ జనసేన నేతల కల్లబొల్లి మాటలు నమ్మొద్దనీ మాజీ కార్పొరేటర్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కె. కన్నబాబు, గంగుల ఆనంద్ బాబు, యు వి రమణ, అల్లు రాహుల్ నాయుడు, సచివాలయ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# అవంతిలో ప్రతిభకు పట్టాభిషేకం

**800 మంది గ్రాడ్యుయేట్లకు పట్టాలు, ప్రశంసా పత్రములు అందచేసిన అవంతి విద్యా సంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి)**



భీమునిపట్నం రూరల్, జనవరి 06, మేజర్ న్యూస్ : అవంతి ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియంలో జరిగిన అవంతియన్స్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు అవంతి గ్రూప్ అఫ్ కాలేజెస్ అయినటువంటి ( చేరకుపల్లి (తగరపువలస), నర్సీపట్నం, భోగాపురం, గరివిడి ) కాలేజీల నుండి పట్టభద్రులైన ఇంజినీరింగ్, ఫార్మసీ విభాగాలలో 800 మందికి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలు, ప్రశంసా పత్రములు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా కమిషనర్ ఆఫ్ పోలీస్ విశాఖపట్నం డా. ఎ. రవి శంకర్ హాజరయ్యారు. ఈ ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు తమలో దాగి ఉన్న వినూత్న ఆలోచనలతో అవకాశములను అందిపుచ్చుకోవాలని హితువు పలికారు. మారుతున్న కాలానుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానముపై పరిశోధనలు చేయాల్సిన దిశగా యువతీ, యువకులు ముందడగు వేయాలన్నారు. లక్ష్యముతో యువత ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అని అన్నారు. ప్రతి విద్యార్థి తనలో ఉన్న నైపుణ్యతను మెరుగుపర్చుకోవాలి. అత్యున్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బంగారు, రజిత పతకాలు బహుకరించారు. ఈ కార్యక్రమములో ప్రొఫెసర్ కె రామ్మోహన్రావు, వైస్ చైర్మన్ , ఏపీ ఎస్ సి హెచ్ సి ఆంధ్రప్రదేశ్, డా. అబ్రహం వారియెస్, టి. సురేష్ కుమార్, ఏ. కృష్ణప్ప, అవంతి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎమ్. ప్రియాంక , వైస్ చైర్మన్ శివ నందీశ్ , మేనేజింగ్ డైరెక్టర్ ఐ. శ్రావణ్ కుమార్, ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ , డైరెక్టర్ డా.చంద్రశేఖర్, అవంతి, నర్సీపట్నం ప్రిన్సిపాల్ డా. సి.పి.వి.ఎన్.జె. మోహన్ రావు, అవంతి రీసెర్చ్ ప్రిన్సిపాల్ గోవింద రావు, అవంతి గరివిడి ప్రిన్సిపాల్ జాషువా జయప్రసాదు, డైరెక్టర్ రాఘవ రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎమ్.బి.వి. రాజు, అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అధ్యాపకులు, భోదన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమము అనంతరం ముఖ్య అతిథులు చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు పతకాలు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు

## గజపతినగరంలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర, అయోధ్య అక్షతలు పంపిణీ



చొడవరం, జనవరి 6, మెజర్ న్యూస్– మండలంలోని గజపతినగరం గ్రామంలో శనివారం రాత్రి హనుమాన్ శోభాయాత్ర, అయోధ్య అక్షింతలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామంలోని రామాలయం నుండి శ్రీరామ నామం సంకీర్తనలు ఆలపిస్తూ గ్రామంలోని హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తూ, ఇంటింటికి అక్షింతలు పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తుల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మేలుకొలుపు, భజన భక్తులు పాల్గొన్నారు.

## జీవిను మర్యాదపూర్వకంగా కలిసిన బోణి



ఆరిలోవ, జనవరి 6, (మేజర్ న్యూస్ ) వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బోణి శివరామకృష్ణ శనివారం విశాఖ స్మార్ట్ సిటీ మాజీ చైర్మన్ గన్న మని (జీ వి )ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి సాలువతో సత్కరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం అయ్యేందుకు అహర్నిశలు కృషి చేస్తానని బోణి పేర్కొన్నారు.

# కదలి రా.. కార్యక్రమంతో వైసిపీలో వణుకు

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



భీమునిపట్నం, జనవరి 06, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత రూపొందించిన కదలి రా.. కార్యక్రమం రూపకల్పనతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డిలో వణుకు మొదలయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం భీమిలి జోన్ 3వ వార్డు నేరళ్లవలస కోలనీలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గంటా నూకరాజు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన జనారంజక హామీలను వివరించి ప్రజలకు తెలియజేసారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను నెరవేర్చి ప్రతీ ఒక్కరినీ ఆదుకుంటామని చెప్పారని అన్నారు. దానితో ప్రజల్లో నూతనోత్తేజం మొదలయిందని అన్నారు. ముఖ్యంగా మహిళలు ఇంకా ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మహాశక్తి, అన్నదాత, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టూ రిచ్, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం వంటి పథకాలతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. చంద్రబాబు ఏదైనా ఒక హామీ ఇచ్చారంటే తప్పకుండా అమలు చేస్తారనే నమ్మకం ప్రజల్లో ఉందని చెప్పారు. అందుకే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించి ప్రజారంజక ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. అదేవిదంగా చంద్రబాబు నూతనంగా రూపొందించిన రా.. కదలిరా..కార్యక్రమానికి ప్రజలనుండి విశేష స్పందన వస్తుందని దానికి నిదర్శనం శుక్రవారం ప్రకాశం జిల్లా కనిగిరిలో జరిగిన కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన జనసందోహమే నిదర్శనమని అందుకే వైసిపీ నాయకులు ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మారోజు సంజీవకుమార్, కంచెర్ల కామేష్, అల్లిపిల్లి సతీష్, అల్లిపిల్లి గురువులు, వియ్యపు అప్పలనాయుడు, రేగాని శంకర్, మహమ్మద్ రిజ్వాన్, లక్ష్మీపతి, కళ్యాణ్ శర్మ, కర్రి పైడిరాజు, నల్లా రాజు, వాసుపల్లి వంశీ, అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## తోటగరువు పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు



ఆరిలోవ, జనవరి 6, (మేజర్ న్యూస్ )జీవీఎంసీ 10 వ వార్డు తోటగరువు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థిని ల కు ఆరిలోవ సీఐ సోమశేఖర్, ప్రధానోపాధ్యాయురాలు భవాని ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ చీఫ్ పబ్లిక్ పాసిక్యూసర్ శైలజ, దిశ సీఐ నిర్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యాచారాలు , డ్రగ్స్, మద్యం, వాటిని తీసుకున్న వారి ప్రవర్తన గురించి వివరించారు. దిశ యాప్ పై అవగాహన కలిగించారు. అపోలో వైద్యులు విద్య, హారిక, ప్రజల చిల్డ్రన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రేమా పేరుతో కొంతమంది అబ్బాయిలు మోసం చేసి ఆడపిల్లల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అటువంటి మాయ మాటలు నమ్మవద్దని చెప్పారు. కొంతమంది డ్రగ్స్, మద్యం, అలవాట్లకు బానిసై ప్రేమ పేరుతో మోసగించి తోటి ఫ్రెండ్స్ తో కూడా అత్యాచారం చేయిస్తున్నారని అటువంటి వారు ఎదురుపడి, ప్రేమిస్తున్నానంటే వారికి ఆరడుగుల దూరం పాటించి ఇంకొకసారి ఇలా మాట్లాడితే పోలీసులకు కంప్లైంట్ చేస్తానని బెదిరించాలని అన్నారు. అమాయకంగా చెప్పిన మాటలు నమ్మి వారితో షికారులు చేస్తే జీవితం నాశనం అవుతుందని హెచ్చరించారు. ఆడపిల్లలు చదివి భారతదేశానికి, పెద్ద చేసిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరిలోవ సీఐ సోమశేఖర్, పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రూ.66 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన




విశాఖపట్నం, జనవరి 06 :- విశాఖ నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా జివిఎంసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె 3వ జోన్ 16వ వార్డు పరిధిలోని పాత వెంకోజిపాలెం, కేఆర్ఎం కాలనీ, మద్దిలపాలె%శీ% తదితర ప్రాంతాలలో సుమారు రూ.66 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, కార్పొరేటర్ మొల్లి లక్ష్మి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కోట్లాది రూపాయలు జివిఎంసి వెచ్చించడం జరుగుతుందని అందులో భాగంగా 16 వ వార్డు పరిధిలోని సుమారు 66 లక్షల రూపాయలు వెచ్చించి సిసి రోడ్లు, సిసి కాలువలు, వరద నీటి కాలువల నిర్మాణానికి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేయడం తోపాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయం సిబ్బంది, వైయస్సార్ సిపి నాయకులు మొల్లి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీష్టి వరల్డ్ స్కూల్ సైన్స్ అండ్ ఆర్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన డి ఈ ఓ

గాజువాక ,మేజర్ న్యూస్:ఉక్కునగరం సెక్టర్ 11లో ఉన్న శ్రీష్టి వరల్డ్ స్కూల్ పాఠశాల ఆవరణలో వార్షికోత్సవ మెగా ఈవెంట్ సైన్స్ అండ్ ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకట లక్ష్మమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అన్నపూర్ణ ఛారిటబుల్ సొసైటీ యొక్క ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్యం వారు గత 30 సంవత్సరాలగా విద్యాసంస్థలను నడుపుతున్న అనుభవంతో జనవరి 6,7 తేదీలలో సైన్స్ అండ్ ఆర్ట్స్ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ప్రతి సృష్టి 2024 అనే థీమ్ తో మొదటి రోజు ఎగ్జిబిషన్ జిల్లా విద్యాశాఖ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట లక్ష్మమ్మ మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుతోపాటుగా ,కళాత్మక, ఆర్ట్స్ తదితర అంశాల్లో మరింత ప్రావీణ్యం సంపాదించేందుకు ఇటువంటి సైన్స్ అండ్ ఆర్ట్స్ ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన అనంతరం, సైన్సు అండ్ ఆర్ట్ ఎగ్జిబిషన్ ఆయన తిలకించారు. ఎగ్జిబిషన్లో సందర్శకులను ఆకట్టుకున్న ముఖ్యమైన ప్రదర్శనలు






టెర్రకోట కోట్ టైల్స్ తో చేసిన మన జాతీయ చిహ్నాలుపెద్దపులి, నెమలి, సింహాలతో కూడిన జాతీయ చిహ్నం, మధుబని, కలంకారి, ఒకేసారి నాలుగు పెయింటింగ్స్ కనిపించే ఇల్యూషన్ ఆర్ట్, ఇన్ఫ్లేషన్ ఆర్ట్, బొగ్గుతో చేసిన ఆర్ట్, 11 అడుగులు ఎత్తు, 4 అడుగులు వెడల్పుతో చేసిన హల్క్ కామిక్ సూపర్ హీరో, అలాగే వెదురు కర్రలు, గోనె సంచులు, కాటన్ క్లాత్, మరియు రంగుల అద్దిన 50 అడుగుల పొడవు గల డ్రాగన్ తయారుచేసి ప్రదర్శించగా , అందులో లోపలికి వెళ్లి బయటికి వచ్చే ఏర్పాటు తదితర అంశాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది. 2022-23 సి బి యస్ ఇ 10వ తరగతి ఫలితాలలో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు మెమొంటోలను బహుకరించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పాఠశాల డైరెక్టర్ పి సుశీల రాణిని, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేఘన కంభం, ప్రిన్సిపల్ చంద్రికను చీఫ్ ప్రిన్సిపల్ శ్రీధర్ బాబును ఉపాధ్యాయులను డిఈఓ అభినందించారు. ఈ ఎగ్జిబిషన్లకు జి. సాయి శైలజ, ఎం, దివాకర్ రావు,(ఎం ఈ ఓలు పరవాడ) వి వి. కృష్ణారావు, అనురాధ, పి కె. మహా పాత్రో, న్యాయ నిర్ణేతలుగా విచ్చేసిన అనూరాధ, కృష్ణారావు, మురళీకృష్ణ, సాయిబాబ, ప్రసాద్, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ యేతర సిబ్బంది, విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.